# తెలంగాణలో రాజకీయ పరిస్థితి - కనీస కార్యక్రమం



(జూలై 2022)

**తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**భారత కమ్యూనిస్టు పార్టీ [మావోయిస్టు]**

స్థానంలో పోలీసుల సహకారంతో పాత, కొత్త భూస్వాములు, కాంట్రాక్టర్లు, గ్రామ పరిపాలక వర్గం, గుండాలు కలిసి ఒక వ్యవస్థగా ఏర్పడి గ్రామ ప్రజలను అన్ని రకాలుగా పీడిస్తున్నారు. పోలీసు స్టేషన్లే పంచాయితీలు చేసే అడ్డాలుగా మారాయి. ఈ దోపిడి ముఠా (క్లిక్) గ్రామీణ ప్రాంతాలల్లో సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బడా బూర్జువా, భూస్వాముల ప్రయోజనాలను కాపాడడంలో ప్రజలను అణచివేస్తుంది. ఈ ముఠాను నిర్మూలించకుండా రైతాంగానికి విముక్తి లేదు. ఈ ముఠాను దెబ్బతీసి గ్రామాల్లో రైతాంగ అధికారాన్ని నిలబెట్టడానికి వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలి.

నేడు కార్మికవర్గం ఎక్కువ భాగం అసంఘటిత రంగం రూపంలో ఉంది. ఈ రంగంలో పని చేస్తున్న కార్మికులను సంఘటితం చేసి వారి హక్కుల కోసం పోరాడాలి. సింగరేణి, ఆర్టీసీ ఇతర సంఘటిత కార్మికుల పోరాటాలకు నాయకత్వం అందించాలి. విద్యార్థులు, యువజనులు మహిళలు, ఉపాధ్యాయులను కూడగట్టి వారి సమస్యలపై పోరాటాలు కొనసాగించాలి. నూతన వ్యవసాయ విప్లవాన్ని కొనసాగించాలి. ఈ కార్యక్రమం గరిష్ట కార్యక్రమంగా ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని, కనీస కార్యక్రమంతో అనుసంధానించుకొని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వినియోగించుకొని రాష్ట్రంలో విప్లవోద్యమాన్ని ముందుకు తీసికొని పోవాలి. ఈ కనీస కార్యక్రమం పై కలిసి వచ్చే శక్తులన్నింటినీ కలుపుకొని విశాల ఐక్యసంఘటన ఏర్పరిచి సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని నిర్మించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది.

## 10. పౌర, ప్రజాస్వామిక హక్కులు

☆ ఎన్ఐఏ దాడులను ఆపాలి, ఊపా చట్టాన్ని, దేశద్రోహ చట్టాన్ని రద్దు చేయాలి.

☆ అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన ఉద్యమకారులని బేషరతుగా విడుదల చేయాలి.

☆ పౌర, ప్రజాస్వామిక హక్కులకు గ్యారంటీ ఇవ్వాలి. ప్రజలకు సభలు, సమావేశాలు పెట్టుకునే స్వేచ్ఛ ఉండాలి.

**11.** ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, ప్రభుత్వ ఫండ్స్‌ను మింగుతూ కోట్లకు పడగెత్తిన టీఆర్ఎస్ నాయకుల అక్రమ ఆస్తులను ప్రజలకు పంచాలి.

ప్రియమైన కామ్రేడ్స్

రాష్ట్రంలో వర్గ వైరుధ్యాలు తీవ్రతరమవుతున్నాయి. భూమి, నిర్వాసిత, నిరుద్యోగం, ఎల్‌పీజీ విధానం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో పట్టణీకరణ పెరుగుతూ మురికి వాడలు వెలసి అందులో నివసించే ప్రజల సమస్యలు పెరుగుతున్నాయి. కుల వివక్ష సంఘటితమై కుల దురహంకారం తీవ్రస్థాయిలో పెచ్చరిల్లుతున్నది. బూర్జువా రాజకీయ పార్టీలు కులం, డబ్బుతో ఓట్లు కొంటున్నాయి. అధికారంలో ఉన్న పార్టీలు పచ్చి ఫాసిస్టు పరిపాలన చాటున విదేశీ కంపెనీలు రాష్ట్రంలో చొరబడి రైతాంగం భూములను కబ్జా చేస్తున్నాయి. హైటెక్ హబ్‌లు, ఫార్మా, ఇతర కంపెనీల పేరిట హైదరాబాద్, రంగారెడ్డి చుట్టు పక్కల ప్రాంతాల్లో ప్రభుత్వ సహకారంతో, రైతుల భూములు విదేశీ, స్వదేశీ పెట్టుబడి దారులు అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఎన్ఆర్ఐలు, వ్యవసాయం చేయని భూస్వాములు తోటలు, ఫామ్ హౌజ్‌ల పేరిట రైతాంగం భూములను ఆక్రమిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో వ్యవసాయ భూములు నివాస స్థలాలుగా మారుతున్నాయి. రింగు రోడ్లు, హైవేల వలన రైతాంగం భూములు కోల్పోతున్నారు.

ఏ కోణంలో చూసినప్పటికీ రాష్ట్రంలో భూమి సమస్యతో రైతాంగం దివాళ తీస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ విప్లవం జరగకుండా రైతాంగం ఈ సమస్యల నుండి బయటపడడం సాధ్యం కాదు. గ్రామీణ ప్రాంతాల్లో రాజ్యం సహకారంతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న ముఠాను దెబ్బతీయకుండా వ్యవసాయ విప్లవాన్ని ముందుకు తీసికెళ్లడం వీలు కాదు. గత నాలుగు దశాబ్దాలుగా రాష్ట్రంలో వ్యవసాయ విప్లవం జరిగి భూస్వాముల, పెట్టుబడిదారుల పునాదులు కదిలిపోగా, వీటిని మళ్ళీ పునరుద్ధరించడానికి పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో దెబ్బతిన్న బడా భూస్వాముల అధికారం



# తెలంగాణలో రాజకీయ పరిస్థితి–కనీస కార్యక్రమం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 'బంగారు తెలంగాణ' చేస్తానని చెప్పి తెలంగాణను అధోగతి పాలు చేశాడు. రాష్ట్ర విభజన నాటికి ధనిక రాష్ట్రంగా వున్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చాడు. ఆర్థికంగా ఎఫ్ఆర్‌బీఎమ్ నియమాలను కూడా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తున్నది. ఇప్పటికీ 2.75 లక్షల కోట్లు అప్పులు చేసింది. వీటికి వడ్డీ చెల్లింపులు నెలకు 10 వేల కోట్లకు పైగానే వుంటుంది. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సామ్రాజ్యవాద దోపిడికి బార్లా తలుపులు తెరించింది. ఐటీ పరిశ్రమలకు, ఫార్మా కంపెనీలకు అతి తక్కువ రేట్లలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని భూములను సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బడా బూర్జువా కంపెనీలకు ధారదత్తం చేస్తున్నాడు. అధిక ఖర్చుతో కాళేశ్వరం నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి సామ్రాజ్యవాదుల నుండి పెద్దపెద్ద పంపులు, పైపులు, ఇతర మెషనరీలు తెచ్చి రాష్ట్ర ప్రభుత్వ బొక్కసాన్ని ఖాళీ చేస్తున్నాడు. ఈ ఎత్తిపోతల ప్రాజెక్టుకు అవసరమయ్యే అధిక కరెంట్ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను ఎప్పటికప్పుడు ఖాళీ చేస్తుంది. ఇది సామాన్యుడి పై భారంగా మారుతున్నది. రియల్ ఎస్టేట్ వ్యాపారం, విద్య, వైద్య రంగాలకు విదేశీ పెట్టుబడులు దండిగా వస్తున్నాయి. తెలంగాణ వ్యవసాయ రంగంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగి రాష్ట్రాన్ని విత్తన హబ్బుగా మార్చుతూ బహుళజాతి కంపెనీలు విపరీతమైన లాభాలు పొందగా రైతాంగం నష్టపోతున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు, ధరలు విపరీతంగా పెరిగిపోయి రైతాంగం వ్యవసాయంలో దివాళ తీస్తున్నారు.

ప్రపంచ ప్రజల చౌకశ్రమతో (గ్లోబల్‌సప్లై చైన్లతో) ఉత్పత్తిని ముడి పెట్టిన ప్రభుత్వాల దాసోహ విధానాల వలన రైతులు ఏ పంటలు వేయాలో తెలియక పంటలు పండించిన తర్వాత మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రభుత్వాలు కొనుగోలు చేయకపోవడంతో విపరీతంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రపంచ బ్యాంకు విధానాల వలన రాష్ట్రం భారీగా దివాళ స్థితికి నెట్టబడింది. స్వయంగా భూస్వామి అయిన కేసీఆర్ ఈ రోజు రాష్ట్రాన్ని దోచుకొని వేల కోట్ల రూపాయలు దిగమింగడమే గాక సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గ ప్రయోజనాలను నెరవేర్చడానికి రాష్ట్రాన్ని ఫాసిస్టు రాజ్యంగా మార్చాడు.

నీళ్లు, నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాలు కావస్తున్న వాగ్దానాన్ని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను బంగారు తెలంగాణ పేరుతో మోసం చేస్తున్నది. రైతుబంధు పథకం భూస్వాములకు, ధనిక రైతులకు వర్తింప చేస్తూ పేద రైతులకు మొండి చేయి చూపిస్తున్నది. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములను అధికారం, డబ్బు వున్నవాళ్ళ పేర్ల మీద మారుస్తున్నారు. దీనితో భూములు కోల్పోయిన రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడడమో లేదా కసితో అధికారులపై దాడి చేయడమో జరుగుతున్నది.

గతంలో రైతాంగ పోరాటాల ద్వారా భూస్వాముల భూములను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న రైతుల భూములను పట్టాలు లేవనే సాకుతో తిరిగి ఆక్రమించుకొని పాత భూస్వాములు కంచెలు వేసి సాగు చేసుకుంటున్నారు. లేదా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాల మూలంగా పాత భూస్వాములు భూములు వదిలి పట్టణాలకు పారిపోయినప్పటికీ వీరు ఏదోరకంగా ఆ భూముల నుండి మిగులు రాబట్టుకుంటున్నారు. పాత భూస్వాముల స్థానంలో కొద్ది మంది ధనిక రైతులు, రాజకీయ నాయకులు కొత్త భూస్వాములుగా అవతారమెత్తారు. పట్టణాలకు పారిపోయిన పాత భూస్వాములు వ్యాపారాల్లో, విద్యాలయాల్లో, రియలెస్టేట్‌లో తదితర వగైరా రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. రాష్ట్రంలో కొత్త, పాత భూస్వామ్య శక్తుల అధికారాన్ని బలోపేతం చేస్తూ దోపిడీని కొనసాగిస్తున్నారు.

రాజకీయ నాయకులు పోలీసుల అండదండలతో ల్యాండ్ మాఫియాలుగా, ఇసుక మాఫియాగా, రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా అవతారమెత్తి రాష్ట్రంలో పెత్తనాలు చలాయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూస్వాముల, దళారీ నిరంకుశ బడా పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం పెద్ద నీటి ప్రాజెక్టులు, ఓసీలు. అభయారణ్యాలు. టైగర్ జోన్స్, యురేనియం, డోలామైట్, ఇనుప గనులు, ఫార్మా కంపెనీలు, ఫామ్ హౌజులు, ఫైరింగ్ రేంజ్‌లు, రింగ్ రోడ్స్, వంటి పలు విధానాలను చేపట్టడంతో నిర్వాసిత సమస్య రోజురోజుకు పెరుగుతుంది. ప్రపంచ బ్యాంక్ నిర్దేశిత హరితహారం కార్యక్రమంతో ఆదివాసులు తమ సాగు భూములు కోల్పోతున్నారు. ఫారెస్టు, పోలీసు అధికారుల జులుంకు బాధింపబడుతున్నారు.

మైదాన ప్రాంతాల లాగానే ఆదివాసీ ప్రాంతాల్లో కూడా వాణిజ్య పంటలు పెరిగాయి. వడ్డీ వ్యాపారులపై ఆధారపడి వాణిజ్య పంటలు వేస్తుండడంతో అప్పుల ఊబిలో ఇరుక్కుంటున్నారు. నల్లరేగడి ప్రాంతాలలో రైతాంగం కాంట్రాక్టు వ్యవసాయం చేస్తున్నారు. కాంట్రాక్టు వ్యవసాయంతో



## 7. విద్యా

☆ విద్యార్థి సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు నిర్వహించాలి.

☆ కేజీ టూ పీజీ ఉచిత విద్య విధానాన్ని అమలు చేయాలి.

☆ విద్యను కాషాయికరణ చేయడాన్ని వ్యతిరేకించాలి.

☆ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను అమలు చేయాలి.

☆ హాస్టల్‌లో వసతి సౌకర్యాలు కల్పించాలి.

☆ కామన్ స్కూల్ విద్యా విధానంకై పోరాడాలి.

☆ ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరించాలి, పాఠశాలల్లో, విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

☆ శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి.

☆ టీచర్ల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి. 317 జీఓను రద్దు చేయాలి.

## 8. వైద్యరంగం

వైద్యరంగంలో కార్పొరేటీకరణ వలన వైద్యం పేద ప్రజలకు అందకుండాపోతున్నది. కరోనా తర్వాత కాలంలో వైద్యం లక్షల వ్యాపారంగా మారింది. ఈ సమస్య నుండి ప్రక్కదారి పట్టించడానికి కేసీఆర్ కిట్టు బి.పి, సుగర్ టెస్టులు అంటూ మోసపు కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతున్నది.

☆ పేద, మధ్య తరగతి ప్రజల వైద్యానికి ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వాలి.

☆ కార్పొరేటి అసుపత్రుల్లో వైద్యం రేట్లు తగ్గించాలి.

☆ కరోనాతో బాధపడుతున్న బాధితుల నుండి కార్పొరేట్ హాస్పిటల్స్ అధిక బిల్లులు వసూలు చేస్తున్న దానికి వ్యతిరేకంగా పోరాడుదాం.

☆ గ్రామీణ ప్రాంతాల్లో పీహెచ్‌సీలను బలోపేతం చేయాలి.

☆ కాంట్రాక్ట్ హెల్త్ వర్కర్స్, నర్సులను పర్మినెంట్ చేయాలి.

## 9. నిరుద్యోగం

☆ నిరుద్యోగ యువతి-యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

☆ నిరుద్యోగ యువతి-యువకులకు నిరుద్యోగ భృతిని చెల్లించాలి.

☆ నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి.

☆ ప్రపంచ బ్యాంకు నిర్దేశిత హరితహారం కార్యక్రమాన్ని రద్దు చేయాలి.

☆ బీజేపీ తీసికొచ్చిన 'నూతన అటవీ సంరక్షణ నియమాలను' రద్దు చేయాలి.

## 4. దళిత సమస్య

☆ దళితులు తమ అస్థిత్వం కోసం జరుపుతున్న పోరాటాలను బలపరచాలి.

☆ దళితబంధు పథకాన్ని దళితులందరికి వర్తింప చేయాలి.

☆ దళితులకు ఒక్కొక్కరికి 3 ఎకరాల భూమిని ఇవ్వాలి.

☆ కుల వివక్ష సాంఘీక అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలి.

☆ దళితుల్లో వర్గీకరణను బలపరచాలి.

## 5. మైనారిటీలు

☆ పేద ముస్లీంలకు 4 శాతం రిజర్వేషన్లను కల్పించాలి.

☆ సీఏఏ ను రద్దు చేయాలి.

☆ వక్ఫ్ బోర్డు ఆస్థులకు రక్షణ కల్పించాలి.

☆ ఉర్దూ భాషను రెండవ భాషగా అన్ని స్కూళ్లల్లో బోధించాలి.

☆ ఉర్దూ పత్రికలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలి.

## 6. మహిళా సమస్యలు

☆ పితృస్వామ్య భావాజాలానికి వ్యతిరేకంగా పోరాడాలి.

☆ మహిళలకు సమాన హక్కుల కోసం పోరాడాలి.

☆ మహిళలపై జరుగుతున్న హింసలు, వివక్షలు, ప్రేమోన్మాద దాడులు, లైంగిక దాడులు, వరకట్న హత్యలను ఖండించాలి.

☆ అశ్లీల సాహిత్యానికి, సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా, స్త్రీని విలాస వస్తువుగా చూపెడుతున్న వ్యాపార ప్రకటనలకు వ్యతిరేకంగా పోరాడాలి.

☆ మహిళలపై పని స్థలాల్లో వేధింపులకు, పరువు హత్యలకు, అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా వివిధ రకాలుగా మహిళలపై జరుగుతున్న హింసలకు, వేధింపులకు వ్యతిరేకంగా పోరాడాలి.



విత్తనాలు ఉత్పత్తి చేయడం, వివిధ రకాల తోటలు పండించడం చేస్తున్నారు. పెట్టుబడి దారుల అవసరాల కోసం రైతుల భూముల్లో జామాయిల్, వెదురు లాంటి ప్లాంటేషన్స్ వేస్తున్నారు. గ్యాట్ ఒప్పందంతోనే రైతులు హైబ్రీడ్ విత్తనాల కారణంగా నష్టపోతున్నారు. ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగమే ధాన్యం కొనుగోలు సెంటర్స్ పెట్టి రైతులను దోచుకుంటున్నారు.

రాజకీయ వ్యవస్థ (సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు), పోలీసు, రెవెన్యూ, కాంట్రాక్టర్స్, పాత, కొత్త భూస్వాములు, గుండాలు, ఇసుక మాఫియా, అవినీతి పరులు అందరు కుమ్మక్కై నూతన భూస్వామ్య వ్యవస్థను కొనసాగిస్తున్నారు.

నూతన ఆర్థిక విధానాలలో భాగంగా కేసీఆర్ అధిక అప్పులు తెచ్చాడు. ఈ అప్పులను ఏదో ఒక రూపంలో, ముఖ్యంగా పన్నుల రూపంలో ప్రజలపై వేసేందుకు పథకాలు రూపొందిస్తున్నాడు. వాటితో కొన్ని సంస్కరణలు అమలు చేస్తున్నాడు. ప్రజలు 50 అడిగితే వంద ఇస్తానని కేసీఆర్ బూటకపు వాగ్ధానాలు చేస్తున్నాడు. కేసీఆర్ కాళేశ్వరం, మిషన్‌భగీరథలో విపరీతమైన కమీషన్లు తీసికోవడమే గాక, కాంట్రాక్టర్ల నుండి కమిషన్లు తీసుకొని వేల కోట్లు సంపాదించాడు. వీటిని అవసరమైనప్పుడు ఎన్నికల్లో ఖర్చు పెడుతున్నాడు. కేసీఆర్ భూస్వామి నుండి దళారీ పెట్టుబడిదారుడిగా మారినాడు.

ప్రపంచీకరణ నిర్దేశిత ఆదేశాలకు అనుకూలంగా హైదరాబాద్ చుట్టూ వున్నా భూములను సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు దారదత్తం చేస్తున్నారు. తెలంగాణలో పర్యావరణ పరిరక్షణను కాపాడుతూ వస్తున్న జీఓ నం 111ను రద్దు చేసి మూసీ పై భాగంలోని భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మివేస్తున్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం రాజధాని నుండి ఇతర పట్టణాలకు వాటితో పాటు మండల సెంటర్ల వరకు విస్తరించింది. రైతాంగ వ్యవసాయ భూములను వెంచర్ల రూపంలో సమీకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు విపరీతమైన లాభాలు గడిస్తున్నారు. వీరంతా టీఆర్ఎస్ ప్రభుత్వ అండదండలతో అనేక అక్రమాలకు పూనుకుంటున్నారు. ఈ వ్యాపారంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోట్లు గడిస్తున్నారు. వీరి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది.

ప్రైవేటీకరణలో భాగంగా తెలంగాణ ప్రజల సంపదలైన సింగరేణి బొగ్గు బ్లాకులు, ఆర్టీసి తదితర రంగాలను కార్పొరేట్ శక్తులకు అమ్మివేయడానికి కుట్ర చేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాల మాగానికి నీరు అందిస్తా అని లక్ష 20,000 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం చేసి వేల కోట్లు కేసీఆర్ కుటుంబం దిగమింగి చివరికి నీటిని పరిశ్రమలకు ధారదత్తం చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని 8 సంవత్సరాలుగా మాయ మాటలతో మోసం చేస్తూ రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకొని కేసీఆర్ మళ్లీ అధికారం కోసం 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేసాడు. ఇందులో భాగంగా పోలీసు వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి 22 వేల మంది పోలీసులను రిక్రూట్ చేసుకుంటున్నాడు. రైతుబంధు పథకం, దళిత బంధు పథకం, 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్‌ని ప్రచారం చేసుకుంటు బూటకపు వాగ్దానాలతో తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి వేసారిన ప్రజలకు భ్రమలు తొలిగిపోతూ టీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతున్నది.

రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో అధికారం చేపట్టడానికి టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపి పోటీ పడుతూ రాజకీయ సమీకరణలు చేసుకుంటున్నాయి.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నది. జూలైలో హైదరాబాద్‌లో బీజేపీ కార్యవర్గ సమావేశం జరపడంతో తెలంగాణాలో అధికారం కోసం చేసే ప్రయత్నాలను బాహాటంగా ప్రకటించింది. మోడీ తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ అని ప్రకటించాడు. తెలంగాణలో ఈ సారి బీజేపీ అధికారంలోకి వస్తుందని బీజేపీ నాయకత్వం ప్రకటించింది. అధికారం కోసం టీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు బీజేపీ పరుగులో దిగింది. దేశంలో బీజేపీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు పరిపాలన నెలకొల్పింది. అత్యంత దూకుడు విధానాలతో సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి చెందిన అంబానీ, అదానీలకు దేశ సంపదలను దోచి పెడుతున్నది. వీరి పెట్టుబడులు దేశంలోని వనరులను దోచుకోవడాన్ని సుసాధ్యం చేయడానికి సుళభతర వాణిజ్యం కోసం అమలులో ఉన్న 1500 చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసింది. పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీల ద్వారా ప్రజలపై పెనుభారం మోపింది. డిజిల్, పెట్రోల్ ధరలు పెంచింది. ప్రజలను అణచడానికి క్రూర చట్టాలను చేసింది. కశ్మీర్‌లో 370 వ ఆర్టికల్‌ను రద్దు చేసి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. సిఎఎ చట్టం ద్వారా మత మైనారిటీలకు దేశంలో నిలువ నీడలేకుండా చేస్తున్నది. దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చే దిశగా అనేక చర్యలు తీసుకుంటుంది.

భూ చట్టాల్లో, అటవీ చట్టాల్లో మార్పులు చేసి కార్పొరేట్ వర్గాలకు లాభాలు చేకూర్చుతున్నది. ప్రస్తుతం గత అటవీ చట్టాల్లో మార్పులు చేసి గ్రామ సభల నిర్ణయంతో సంబంధం లేకుండా అటవీ భూములను పెట్టుబడిదారులకు అప్పజెప్పె, 'అటవీ సంరక్షణ నియమాల' పేరిట కొత్తగా నిర్ణయం తీసికొన్నది. రాష్ట్రంలో ఎన్ఐఏ దాడులను కొనసాగిస్తున్నది. ముస్లీంలు, దళితులు,



☆ సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి.

☆ ఆర్టీసీ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి.

☆ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను, ఔట్ సోర్సింగ్ కార్మికులను, క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

☆ ఓపన్ కాస్టులను రద్దు చేయాలి.

☆ డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.

3. ఆదివాసీ

☆ ఆదివాసీ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి.

☆ గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయ సేకరణతోనే పనులు చేపట్టాలి.

☆ పెసా చట్టాన్ని 5వ,6వ షెడ్యూల్‌ని, 1/70 చట్టాన్ని, జీవో నెంబర్ 3ని అమలు చేయాలి.

☆ ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.

☆ హరితహారం పేరుతో పోడు భూముల్లో చెట్లను నాటుతూ ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూముల నుండి తరిమి వేయడానికి వ్యతిరేకంగా పోరాడాలి. పోడు కొట్టిన రైతులపై కేసులు, దాడులు నిలిపివేయాలి.

☆ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలి.

☆ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి.

☆ జల్–జంగల్–జమీన్ ఆత్మగౌరవం, అధికారం నినాదంతో పోరాటాన్ని కొనసాగించాలి.

☆ ఆదివాసీ ప్రాంతాల్లో సకాలంలో, వర్షాకాలంలో కూడ మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.

☆ అటవీ ఉత్పత్తులపైన ఆదివాసీలకు హక్కులు కల్పించాలి.

☆ ఆదివాసీ మహిళలను మోసం చేసే ఆదివాసేతరులపై చర్యలు తీసుకోవాలి.

☆ ఐటీడీఏ లకు నిధులు ఎక్కువగా కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

☆ ఆదివాసీ ప్రాంతాల్లోకి 1976 తర్వాత వలస వచ్చిన లంబాడీలకు రిజర్వేషన్ హక్కును తొలగించాలి.

# మన కార్యక్రమం

## 1. రైతాంగ సమస్యలు

☆ గ్రామీణ ప్రాంతంలో కొత్త, పాత భూస్వాముల దోపిడి, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలి.

☆ వడ్డీ వ్యాపారంపై కంట్రోల్ విధించాలి.

☆ ఋణ మాఫీకై, కల్తీ విత్తనాలకు వ్యతిరేకంగా, కాంట్రాక్టు వ్యవసాయానికి వ్యతిరేకంగా పోరాడాలి.

☆ గిట్టుబాటు ధర చెల్లించాలని, రైతుబంధు పథకం 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు వర్తింపజేస్తూ, కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలి.

☆ రైతుబంధు పేరిట భూస్వాములకు ప్రజల సొమ్మును పంచే విధానం నిలిపివేయాలి.

☆ భూస్వాములకు అనుకూలమైన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి.

☆ రియల్ ఎస్టేట్ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడాలి.

☆ రాష్ట్రంలో మిగులు, ప్రభుత్వ, బంజరు భూములను వ్యవసాయ కూలీలకు పంచాలి.

☆ కౌలు రైతులకు వ్యవసాయంలో గుర్తింపు ఇవ్వాలి. పాసుపుస్తకాలలో అనుభవదారుని కాలం తిరిగి పెట్టాలి.

☆ పంజాబ్ లాగా తెలంగాణలో కూడ 'మండి' వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ధాన్యానికి మద్దత్తు ధరలు ప్రకటించాలి.

☆ ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం చేయాలి.

☆ ప్రాజెక్టుల పేరుతో ప్రజలను నిర్వాసితులను చేయడం ఆపివేయాలి.

☆ పేద రైతులకు, కౌలుదారులకు ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలి.

☆ ఆత్మహత్యలు చేసుకొన్న రైతాంగానికి ఆర్థిక సహాయం అందించాలి.

☆ పేద, మధ్యతరగతి ప్రజలకు బ్యాంక్ ఋణాలు ఇవ్వాలి.

## 2. కార్మిక వర్గం

☆ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకించాలి.

☆ అసంఘటిత కార్మికుల, వలస కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.



ఆదివాసులపై దాడులు చేస్తున్నది. ఏక్ భారత్-శ్రేష్ట్ భారత్ అని చెబుతూ దేశంలో ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీస్తూ దేశంలో రాష్ట్రాల హక్కులను కాల రాచివేస్తున్నది. తెలంగాణలో అధికారంలోకి రావడం ద్వార సింగరేణి బొగ్గును, కాళేశ్వరం నీటినీ కొల్లగొట్టి అంబానీ, అదానీలకు అప్పజెప్పడానికి కుట్రచేస్తున్నది. అటవీ సంపదలను, వ్యవసాయ భూములను, హైదరాబాదు చుట్టు పక్కల భూములను సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ పెట్టుబడుదారులకు కట్టబెట్టుతుంది. రాష్ట్రంలో హిందూ, ముస్లీంల మధ్య చిచ్చుపెట్టి మత కలహాలను చేసిన చరిత్ర బీజేపీకి ఉంది. తెలంగాణాలో హిందువులు, ముస్లీంలు కలిసిమెలిసి ఉంటారు. రాష్ట్రంలో సెక్యులర్ భావాలు ప్రజల్లో బలంగా ఉన్నాయి. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో శాశ్వతంగా ప్రజలను విభజిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు విప్లవ, ప్రజాస్వామిక, సెక్యులర్ విలువలతో కూడిన పోరాట సామర్థ్యం కలిగి ఉన్నారు. సామ్రాజ్యవాద, భూస్వామ్య దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉంది. రాష్ట్రంలో బీజేపీ అధికారానికి వస్తే ప్రజల పోరాడే శక్తిని చంపివేసి దోపిడిదారులకు స్వర్గధామంగా మార్చివేస్తారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీనీ అధికారానికి రాకుండా ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలి.

మొన్నటి వరకు టీఆర్ఎస్‌కు, బీజేపీకి మధ్య సఖ్యత ఉండేది. బీజేపీ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలన్నింటికీ టీఆర్ఎస్ మద్దత్తు ప్రకటించింది. బీజేపీ తెలంగాణలో అధికారానికి రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో తన అధికారానికి ముప్పు ఏర్పడిందని భావించిన కేసీఆర్ బీజేపీతో ఘర్షణకు దిగాడు. దీనితో రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య తీవ్రమైన పోటీనెలకొంది.

కాంగ్రెసు పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంతో ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడంతో కాంగ్రెసు పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరచాలని నిర్ణయించింది. దానితో తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించింది. కానీ తెలంగాణాలో ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెసు పార్టీ అధికారానికి మాత్రం రాలేకపోయింది. రెండు ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెసు పార్టీ అధికారం కోసం తన సర్వశక్తులను కేంద్రీకరిస్తున్నది. అందులో భాగంగా వరంగల్‌లో పెద్ద బహిరంగ సభ జరిపి రైతు డిక్లరేషన్ ను ప్రకటించి, దాన్ని ప్రచారం చేస్తున్నది. కాంగ్రెసు పార్టీ సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వాములకు సేవ చేస్తున్న దేశంలోని పార్టీల్లో పురాతన పార్టీ. ప్రస్తుతం దేశంలో బీజేపీని ఎదుర్కోలేక బలహీనపడింది. అయితే రాష్ట్రంలో అది కొంచెం బలంగానే ఉంది.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విప్లవ శక్తులు, ప్రజాస్వామికవాదులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువజనులు చురుకుగా పాల్గొనగా, ప్రజలు పోరాటాల్లో కదిలారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రజల ప్రజాస్వామిక డిమాండ్లను తుంగలో తొక్కి సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గ భూస్వామ్య వర్గాల ప్రతినిధిగా పచ్చి నియంతృత్వాన్ని నెలకొల్పింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అఖండ శక్తుల్లో పుంజీడు మంది టీఆర్ఎస్ పంచన చేరారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని ఆశించిన ప్రజలు టీఆర్ఎస్ పరిపాలన చూసిన తర్వాత తాము మోసపోయామని ఆక్రోషాన్ని వెలిబుచ్చుతున్నారు.

రాష్ట్రంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడుతున్న విప్లవ పార్టీ పై టీడీపీ, కాంగ్రెసు, టీఆర్ఎస్ ప్రభుత్వాలు తీవ్ర దమన కాండ కొనసాగించాయి. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా నాయకులపై ఉపా చట్టాన్ని మోపి అరెస్టులు చేస్తున్నది. ప్రజాసంఘాలను నిషేధించ ప్రయత్నించింది. విప్లవకారులను అరెస్టులతో పాటు, బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నది. అయినప్పటికీ విప్లవ పార్టీ తీవ్ర నిర్బంధం మధ్యనే నీటిలో చేపలాగా ప్రజల్లో పని చేస్తున్నది.

సిపిఐ, సిపిఎం లు ప్రజల సమస్యలను చేపట్టి ప్రజా ఉద్యమాలను నిర్మించకుండా, పార్లమెంటరీ రాజకీయాల్లో కూరుకొని పోయి అధికార పార్టీయైన టీఆర్ఎస్‌తో జత కడుతున్నాయి. నల్గొండలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు మద్దత్తు పలికాయి. ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటాల్లో ఈ పార్టీలు మిలిటెంట్‌గా పాల్గొనక పోవడంతో అవి ప్రజల విశ్వసనీయతను పొందలేకపోయాయి. ఇవి పచ్చి రివిజనిస్టు విధానాలతో దిన దినం ప్రజలకు దూరమై పాలక పార్టీల తోకలుగా మారాయి. తెలంగాణలో ఒక్క సీటుకూడ గెలుచుకోలేని స్థితిలోకి నెట్టబడినాయి.

ఎంఎల్ పార్టీలు అంతఃహ కలహాలతో విడిపోయి బలహీన పడిపోయాయి. ఈ పార్టీలు కూడ సంఘటిత, మిలిటెంట్ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం అందించే స్థితిలో లేవు.

షర్మిల ఇంట్లో ఆస్తుల పంపకంపై అన్నతో వచ్చిన గొడవతో వైఎస్ఆర్‌సిపి పార్టీతో సంబంధాలు తెంచుకొని తెలంగాణాలో వైఎస్ఆర్‌సిపి పార్టీని పెట్టి పాదయాత్రలు చేస్తూ బలపడాలని చూస్తున్నది. షర్మిలకు తన తండ్రి అధికారంలో ఉన్నప్పుడు బయ్యారం గనుల్లో వాటా ఉంది. ప్రస్తుతం తెలంగాణ వనరుల మీద కన్నేసి తెలంగాణలో తన తండ్రి పేరును ఉపయోగించుకుంటూ అధికారానికి రావాలని ప్రయత్నిస్తున్నది.



మాజీ ఐపీఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్ బహుజన సమాజ్ పార్టీలో చేరి రాష్ట్రంలో పాదయాత్రలు, సభలు, సమావేశాలు జరుపుతూ దళితులకు అధికారం అని ప్రచారం చేస్తున్నాడు. ప్రవీణ్‌కుమార్ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎస్.పి గా పని చేసినప్పుడు విప్లవోద్యమాన్ని అణచడంలో ముందుభాగంలో ఉన్నాడు. అనేక బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడినాడు. తర్వాత ప్రభుత్వ అధికారిగా స్వేరో సంస్థను నిర్మించి, గురుకులాల బాధ్యత చూస్తూ దళితుల్లో ఒక సెక్షన్‌ను అత్యంత భష్టు పట్టిన వారిగా తయారు చేసాడు. వీరే ప్రస్తుతం ప్రవీణ్‌కుమార్‌కు అండదండలుగా ఉన్నారు. అంబేద్కర్ సిద్ధాంతం గురించి చెప్పే ప్రవీణ్‌కుమార్, ఆయన ప్రతిజ్ఞను కరీంనగర్‌లో చదివితే, బీజేపీ బెదిరించగా భయపడి పారిపోయాడు. అలా బీజేపీతో ధైర్యంగా పోరాడే శక్తి ప్రవీణ్‌కుమార్‌కు లేదని నిరూపించుకున్నాడు. బిఎస్‌పి ఉత్తరప్రదేశ్‌లో అధికారానికి వచ్చినప్పటికీ దళితులకు ఒరగబెట్టిందేమి లేదు. అంబేద్కర్ కుల నిర్మూలన కోసం పోరాడితే బిఎస్‌పి అధికారం పేరిట కుల ధృవీకరణ కోసం పోరాడుతున్నది.

ప్రభుత్వ నిర్బంధం, ప్రజల సంఘటిత శక్తి తగ్గిపోవడం వలన రాష్ట్రంలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెసు పార్టీలు ప్రజలను వివిధ పద్ధతుల్లో ఆకర్షించి అధికారానికి రావడానికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లు అధికారం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇందులో అధికారంలో ఉన్న బీజేపీ, టీఆర్ఎస్‌లు ముందు భాగాన ఉన్నాయి.

ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో పోడు భూముల పోరాటాలు మిలిటెంట్‌గా ముందుకు వస్తున్నాయి. టీఆర్ఎస్ అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమంలో ఆదివాసులు సేద్యం చేస్తున్న భూములన్ని కబ్జా కాగా ఆదివాసులు తమ భూముల రక్షణ కోసం తెగించి పోరాడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలోని రామన్నగూడెం, మంచిర్యాల జిల్లాల్లో కోయపోచ గూడెంలో ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని ధైర్యంగా పోరాడుతున్నారు. ఈ పోరాటాలకు ప్రజలంతా మద్దత్తు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే అవకాశాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడ బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరిస్తున్నది. దీనితో తెలంగాణ కొంగు బంగారం అయిన సింగరేణి తన ఉనికిని కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. దీనితో కార్మికవర్గం రెండు రోజుల సమ్మెలో తన శక్తిని ప్రదర్శించింది. నిర్వాసిత సమస్య మీద గౌరవెల్లి ప్రజలు మిలిటెంట్ ఆందోళన చేపట్టారు. ఈ రకంగా రాష్ట్ర వ్యాప్తంగా అందోళనలు ముందుకు వస్తున్నాయి. దోపిడి పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలు ముందుకు కదులుతున్నారు.